
18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 26 డిసెంబర్ 2024 పేజీలు : 10

## అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 25): అయ్యప్ప మహా పడిపూజలో రాష్ట్ర మాజీ మంత్రి పాల్గొనీ అయ్యప్ప స్వామి భక్తులకు తన శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల జి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో భీమిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజల్లో

మిగతా 2లో

# ఏసుక్రీస్తు జన్మించిన
# పవిత్ర దినమే క్రిస్మస్
## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): ఏసుక్రిస్తు జన్మించిన పవిత్ర దినమే క్రిస్మస్ అని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. బుధ వారం పట్టణంలోని మెథడిక్ చర్చి, జనరేషన్ ఫర్ క్రైస్ట్ చర్చి, ఇమ్మానియల్ ఎజీ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...

మిగతా 2లో

# ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన గవర్నర్

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) : తెలంగాణ పర్యటన సందర్భంగా భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ఆయన సతీమణి సుదేష్ ధన్కర్ లు ప్రత్యేక విమానంలో బుధవారం శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్ పోర్టు వద్ద ఉప రాష్ట్రపతి దంపతులకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, వద్దిరాజు రవిచంద్ర కేఆర్ సురేష్ రెడ్డి, దివకొండ దామోదర్ రావు, పార్థసారధి రెడ్డి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ప్రోటోకాల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకట్రావు, రాష్ట్ర డిజిపి జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తదితరులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు విమానాశ్రయం నుంచి మెదక్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. మెదక్ జిల్లా పర్యటన ముగించుకుని సాయంత్రం 5 గంటలకు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు కన్హా శాంతి వనం చేరుకున్నారు.

**మనిషిని మనిషిగా చూడని**

# మను ధర్మ శాస్త్రం మాకొద్దు

**- కొడంగల్‌లో మనుస్మృతి ప్రతుల దహనం**




కొడంగల్, డిసెంబరు 25 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కుల నిర్మూలన పోరాట సమితి, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రం మాకొద్దంటూ డిసెంబరు 25, 1927లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చేపట్టిన మనుస్మృతి ప్రతుల దహనంను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. నాటి స్ఫూర్తితో మానవ మనుగడకు అడ్డుగా నిలిచిన మనుస్మృతిని దహనం చేద్దాం..మానవ హక్కులను కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కేవన్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రప్ప, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, డీవీఎంసీ సభ్యుడు కే.దస్తప్ప, కేఎన్‌పీఎస్ నాయకులు అంజయ్య, బల్‌రాం, అంజి, మహేశ్, పకీరప్ప, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారం సాయిలు, పి.వెంకటయ్య, డి.యేసు, రఘు, మైలారం శ్రీనివాస్, విజయ్, నర్సప్ప, వెంకటయ్య, లింగంసాయిలు, పి.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం : ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఈటల, క్రిస్మస్ వేడుకలను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలి. క్రీస్తు సందేశం మానవతా మార్గానికి ప్రతీక. అందరూ క్రీస్తు జీవితం నుంచి స్ఫూర్తి పొందాలి అని పిలుపునిచ్చారు.శామీర్ పేటలో తన నివాసంలో ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యక్రమంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ

**-వాజ్‌పేయ్.. కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన ధీశాలి**

కార్యక్రమం ఆనందభరితంగా సాగింది, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించింది.మరోవైపు, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఈటల రాజేందర్ వాజ్‌పేయి.. కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన ధీశాలి అని వ్యాఖ్యానిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు.తన ట్వీట్‌లో ఈటల పేర్కొన్నారు: బీజేపీ సింగిల్ డిజిట్ సీట్లకు పరిమితమైన సమయంలో, దేశమంతా కాషాయ జెండా ఎగరుస్తామని వాజ్‌పేయి చేసిన సవాలు నేటికీ అక్షర సత్యం. కమలం దేశమంతా వికసిస్తోంది. వాజ్‌పేయి పాలనాదక్షత, దార్శనికత సదా స్మరణీయం. ఆ మహోన్నత సేవలకు పుష్పాంజలి అంటూ ఘనంగా స్మరించుకున్నారు.



# మాకు న్యాయం చేయండి అధికారులను వేడుకుంటున్నా బాధితులు

▶▶ విలేకరుల సమావేశంలో బాధితుల ఆవేదన ▶▶ ప్రభుత్వ భూములను సైతం అమ్మేస్తున్నాడని ఆరోపణ





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 25) : మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తౌడోజు రమేష్ , తౌడోజు రాఘవాచార్యులకు చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన తమకు దాయాదులైన మాజీ సర్పంచ్ శ్రీనివాసాచారి అనే వ్యక్తి తమకు తాతల కాలం నుండి వారసత్వంగా సంక్రమించిన సొంత భూమిని అతని స్వాధీనంలోకి తీసుకొని ఇతరులకు అమ్మి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విలేకరుల సమావేశంలో బాధితులు వాపోయారు. బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తౌడోజు రమేష్, తౌడోజీ రాఘవాచారి మాట్లాడుతూ మాకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, సీఎం ఛాంబర్‌లోని రెవెన్యూ అధికారులకు, సీసీఎల్ఏ ల్యాండ్ రికార్డు అధికారులకు, స్థానిక ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీస్ ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు చేసిన న్యాయం జరగడంలేదని బాధితులు వాపోయారు. రాంపూర్ గ్రామ శివారులోని 295,317,321,323,328,330,365,367,371,376 సర్వే నెంబర్లలో సుమారు 16 ఎకరాల భూమిలో ముగ్గురికి సమాన భాగాలు చేసుకున్నప్పటికీ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా యొక్క భూముల్లో కాడిలు పాతి ఇతరులకు అమ్మి వేస్తూ మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపించారు. అదేవిధంగా 320,325,370 సర్వే నెంబర్ లోని ఔసలోని బొంద అనే పోరంబోకు ప్రభుత్వ భూమిని సైతం తన కుటుంబ సభ్యుల పేరు మీదికి మార్చారని ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ కందుకూరు ఆర్డీవో కార్యాలయంలోని ప్రజా దర్బార్లో కూడా ఫిర్యాదు చేసినట్లు సూచించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# వాజ్‌పేయి జీవితం భావితరాలకు ఆదర్శం

–బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) :మాజీ ప్రధాని వాజ్‌పేయి జీవితం భావితరాలకు ఆదర్శమని బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయి జయంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాజీ ప్రధాని వాజ్‌పేయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశానికి మూడు సార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నిస్వార్థంగా సేవలందించి దేశ ప్రజల మన్ననలు పొందిన మహానాయకుడని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమే క్రిస్మస్



**మొదటిపేజీ తరువాయి...** క్రీస్తు పుట్టింది డిసెంబర్ నెలలోనే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలైంది డిసెంబర్ నెలలోనే, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పుట్టినరోజు కూడా డిసెంబర్ నెలలోనే కావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్. భారతదేశం భిన్న మతాల, కులాల సమూహంమని ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను కూడా గౌరవించడం మానవత్వం అందరం కలిసి మెలిసి జీవించాలి, ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలన్నారు. బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందిస్తున్నది. దేవుడు కరుణామయుడు, దయార్ద్ర హృదయుడు పాపాలు చేసిన వారిని క్షమించి వారు మంచి మార్గంలో పయనించడానికి మార్గం చూపుతారు.ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ మిషనరీలు వందల సంవత్సరాలుగా విద్యను, వైద్యాన్ని సేవా భావంతో అందిస్తున్నాయి.నేను కూడా మిషనరీ స్కూల్లో చదువుకున్నాను. క్రిస్టియన్ కాన్వెంట్ స్కూళ్లలో టీచర్లు విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా ప్రేమిస్తారు. అక్కడ చదివిన విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అధికారికంగా జరుపుతున్నది. తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వ పథకాలలో క్రిస్టియన్ లను భాగస్వామ్యం చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందే విదంగా చర్యలు తీసుకుంటాను. రాజకీయంగా దేశంలో క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయి. మనకు మేలు చేసే వారు ఎవరనేది ఆలోచన చేసి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, పాస్టర్లు, క్రిస్టియన్ సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియో జకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ముందుగా అయ్యప్ప స్వామి భక్తులకు తన శుభాకాంక్షలు తెలిపారు. వారి ప్రయాణం సక్రమంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఎంసి ఎంఎంసి బి ఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అర్కల కామేష్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ మద్ది నర్సింహారెడ్డి, నాయకులు గట్టు మైహిపాల్, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వి ఎస్ వై బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నీ ప్రారంభించిన పారిజాత

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 25): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లో వి ఎస్ వై బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, అవి శారీరక శ్రమ లేని కారణంగా అనారోగ్యాల భారిన పడకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా అలాగంట వ్యాయామంతో పాటు క్రీడలను ప్రోత్సహించడం అవసరమని అన్నారు. ఈ



కార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాంకు చైర్మన్ మద్ది నరసింహారెడ్డి, మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, నాయకులు మద్ది హనుమంత రెడ్డి, పుట్టగళ్ల జగన్, బంగారు మురళీమోహన్, వి. మల్లేష్ యాదవ్, వి. కృష్ణ యాదవ్, క్రికెట్ యజమాన్యం, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 25): కందుకూరు మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని బుధవారం మండలంలోని పలు గ్రామాలలోని చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో చర్చి పాదర్ రాబర్ట్‌కు ఎంఆర్‌పీఎస్ టీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద న ర్సింహ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, నాయకులు రాములు, నర్సింహ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఎస్.ఐ సైదులు పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాయిచెట్టు చందు తదితరులు పాల్గొన్నారు.



# పదునెట్టాంబడి అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో పదునెట్టాంబడి అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నేడు మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరగనుంది. మద్ది జగదీశ్వర్ రెడ్డి గురు స్వామి పర్యావేక్షణలో అయ్యప్ప స్వాములు మంగళవారం ఉదయం 6 గంటలకు గణపతి హోమం, కళాశాపూజ నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు ధ్వజావిష్కరణ కార్యక్రమం జరిగింది. 25 బుధవారం ఉదయం 6 గంటలకు గణపతి హోమం, 10 గంటలకు లక్ష పుష్పార్చన జరుగుతుందని, సాయంత్రం మూడు గంటలకు మామిడిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి ఊరేగింపు ఉంటుందన్నారు. నేడు గురువారం ఉదయం 9 గంటలకు కేరళ అర్చకులు ఉన్ని కృష్ణన్ నంబూద్రి గురు స్వామి, ప్రసాద్ గురుస్వాములచే శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించబడుతుందని మద్ది జగదీశ్వర్ రెడ్డి గురు స్వామి తెలిపారు. ఈ మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# నా తండ్రి చేసిన సేవలను కొనసాగిస్తాను : కౌన్సిలర్ మణికంఠ గౌడ్

● నాల్గవ వార్డులో ఆరవ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్ చేతుల మీదుగా క్రిస్మస్ వేడుకలు

● చర్చిలకు15 కిలోల కేకులను అందించిన కౌన్సిలర్ మణికంఠ గౌడ్

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) : క్రిస్మస్ పర్వదినం సదర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని నాల్గవ వార్డులో ఉన్న యేసుక్రీస్తు ప్రార్ధన మందిరాలకు ఆరవ వార్డు కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ తన వంతు సహాయం అందించారు. అనంతరం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ఏడు చర్చిలకు 15 కిలోల కేకు చొప్పున ఒక్కొక్క చర్చికి అందజేశారు. ఇదిలా ఉండగా నాల్గవ వార్డులోని కిష్టాపూర్ లో గల నిస్సి మిరాకిల్ మినిస్ట్రీస్ చర్చి సభ్యులకు విలువైన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సదరు కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తన తండ్రి (చిలక రాజు) బాటలోనే క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రతి సంవత్సరం చర్చిలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారిని ఆయన చేసిన సేవలో భాగంగానే నేడు మా తండ్రిగారు చేసిన సేవలను ఇప్పటికీ ఎప్పటికీ చేస్తానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మోనార్క్ జి.ప్రసాద్ రాజు, టి. రమేష్ బాబు, జయల్ బాబు, డబిల్ పూర్ నవీన్, సుధా బాబు, తుడుం నరసింహ, కృష్ణ, ఎల్ల రాజులతో పాటు పాల్గొన్నారు.



# అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు అభినందనీయం

## - ఎంపీ ఈటల రాజేందర్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 25): అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు అభినందనీయమని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయ్ జయంతిని పురస్కరించుకోని ఎదులాబాద్లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన జట్టుకు ఈటల బుధవారం స్థానిక పెరిక సంఘంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయ్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేశాడని గుర్తుచేశారు. వాజ్పేయ్ పుట్టిన రోజే ఎదులాబాద్కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు కాలేరు రామోజీ జన్మించారని. ఇరువురి పుట్టిన రోజు సందర్భంగా రామోజీ గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం. పేదలకు దుప్పట్లు పంపిణి అభినందనీయమన్నారు. పేదలను ఆదుకోవాలని రామోజీ సైతం నిత్యం పాటుపడుతుంటాడని ఈటల తెలిపారు. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీపీ సుదర్శన్రెడ్డి, కౌన్సలర్ మహేష్ అచ్చిని నర్సింహ్మ, ఎదుగని శ్రీరాములు, ఆంజనేయులు, సాల్వేరు రఘు, కాలేరు శ్రీరామ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

● మృతునికి భార్య, కుమారుడు

● ప్రస్తుతం మృతుని భార్య గర్భవతి




మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25) : రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం దండిగూడెం గ్రామానికి చెందిన కోరివి భాస్కర్ (30) మేడ్చల్ నుంచి తన స్వగ్రామానికి టీఎస్13ఈఈ1549 అనే నెంబర్ గల తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తన స్వగ్రామానికి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గుబ్బ కోల్డ్ స్టోరేజ్ సమీపంలో గుర్తుతెలి యని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే లోపే సదరు వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉండగా ప్రస్తుతం మృతుని భార్య గర్భవతి అని తెలిసింది. సమాచారం తెలిసిన వెంటనే 108 అత్యవసర అంబులెన్స్ లో సంఘటన స్థలానికి ఈఎంటి పోశెట్టి, పైలెట్ తిరుపతి చేరుకున్నారు.

# క్రీస్తు బోధనలను ఆచరించినప్పుడే జీవితానికి సార్ధకత



ఘట్ కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 25): ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తు సత్యమార్గాన్ని ఎంచుకుని ఆచరించాలని చేసిన ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు పాటించినప్పుడే జీవితానికి సార్ధకత ఉంటుందని ఘట్ కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ లోని చర్చీలలో దార్ల విజయ్ ఎలిజిబెత్ ప్రేమహస్తం ప్రార్ధన మందిరం, నాతరి రిబికా సురేష్ బేరిత్ ప్రార్ధన మందిరం లలో బుధవారం జరిగిన క్రీస్మస్ వేడుకలలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేసిన దుస్తులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. చేసిన పాపాలను అదే జన్మలో ప్రాయశ్చిత్తం చేసుకుని పుణ్య మార్గాన్ని ఆచరించాలని బోధించిన దేవుడు ఏసు ప్రభువు అన్నారు. ఈ సందర్భంగా చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. యేసుక్రీస్తు కీర్తనలను ఆలపిస్తు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాలలో క్రైస్తవ మతస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా భక్తి గీతలతో అయ్యప్ప స్వాములు నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్మటి అశోక్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కృష్ణాజి,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు నర్సింహారెడ్డి,ఉమ్మడి కుల్కచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, మండల ఎస్టి సెల్ నాయకులు గోపాల్ నాయక్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య,కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మన్యం, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తుల ఆత్మీయ సత్కారం

● అన్నదాన మహోత్సవం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడంతో పాటు, భక్తులకు అన్నదాన మహోత్సవం ఘనంగా జరిగింది.అద్రాస్ పల్లి గ్రామానికి చెందిన పులి సత్తయ్య దంపతులు, పులి ప్రభాకర్ దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందించారు.పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రేమతో సమర్పించిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. పులి కుటుంబ సభ్యుల ఈ ధర్మకార్యాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా అభినందించి, ప్రత్యేక సత్కారాన్ని అందజేశారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు


● శామీర్‌పేటలో సంతోషోత్సాహం



శామీర్ పేట చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తూముకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట మరియు మూడు చింతలపల్లి మండలాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి యేసు ప్రభువు సందేశాన్ని భక్తులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, కొవ్వొత్తుల వెలుగులతో చర్చిలు ప్రకాశించాయి. భక్తుల మధ్య సంతోషం, ఆనందం వెల్లివిరిసింది.క్రిస్మస్ వేడుకలలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని, ప్రార్థనలు చేసి, యేసు ప్రభువుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# విహార యాత్రలో దిర్సంపల్లి ప్రాథమిక విద్యార్థులు



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): దోమ మండల పరిధిలో నిదిర్సంపల్లి ప్రాథమిక నుండి విజ్ఞాన విహారయాత్రలో భాగంగా లక్నవరం, వెయ్యి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయం వరంగల్ పోర్టు వంటి ప్రదేశాలను పిల్లలు విద్యార్థులు పాఠశాల బృందం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఆర్ కేశవులు మాట్లాడుతూ నాటి కాకతీయుల చెరువులు, కట్టడాలు వారి జీవన విధానం, ముందుచూపు ఆలోచనలు టెక్నాలజీ మనకెంతో ఆదర్శప్రాయం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పరిపూర్ణ ,నారాయణ, సతీష్ కుమార్, గోపాల్, శేఖరయ్య,వెంకటదాస్ పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి

▶▶ భారతదేశ పదవ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి

▶▶ ఘన నివాళులర్పించిన అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 25): భారతరత్నం,పద్మభూషణ్ అవార్డులు పొందిన భారతదేశ పదవ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్ బిహారీ వాజ్పాయ్ శతజయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై మహానేత అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... వాజపేయి దేశ రాజకీయాలలో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడని ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని, ప్రధానిగా సైనిక శక్తిని, రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా దేశం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ద్వారా అభివృద్ధి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెంచారన్నారు.జాతీయ రహదారుల రూపకల్పనలో తన ముద్ర మరువలేనిదని అన్నారు. వారిపై తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, సహకార మాజీ బ్యాంక్ డైరెక్టర్లు పుల్లారెడ్డి, తోటా ప్రతాప్ రెడ్డి, గిరిరాజు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, ఏనుగు మోహన్ రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, మర్రి అంజిరెడ్డి, జనగే రమేష్ యాదవ్, ఏనుగు సుధాకర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, పెద్దయ్య ముదిరాజ్, నర్సింగ్ యాదవ్,తోట శ్రీకాంత్ రెడ్డి, యాతం వెంకటేష్, లాలం కొండల్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కృష్ణ, ఏనుగు రాజిరెడ్డి, సామ రఘు, కందడి మల్లారెడ్డి, వంక ప్రభాకర్, బీజేవైఎం జిల్లా నాయకులు సాయి సంతోష్, ప్రణీత్ ముదిరాజ్, శ్రీకాంత్, వంశీ, విజయ్, నాయిని అశోక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమయపాలనలో బస్సు నడపాలి




మహేశ్వరం,మేజర్న్యూస్(డిసెంబరు25): తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో సర్దార్ నగర్ గ్రామం విద్యార్థులకు స్కూల్ మహేశ్వరం గవర్నమెంట్ కాలేజీలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి ఉదయం , సాయంత్రం ఆ రూట్లో బస్సు రాకపోవడంతో విద్యార్థులలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని సమయ పాలనలో బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల సమస్య త్వరగా పరిష్కరించాలని బుధవారం డిపో మేనేజర్కు తుక్కుగూడ మున్సిపల్ ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్,కౌన్సిలర్ రాజమొని రాజు వినతి పత్రం అందజేశారు.మేనేజర్ స్పందించి సర్దార్ నగర్ గ్రామంలోకి ఉదయం సాయంత్రం బస్సు నడిపిస్తామని తెలిపారు.సమయ పాలనలో బస్సు నడుపుతున్నదుకు గ్రామస్తులు స్కూల్ విద్యార్థులు కాలేజీ విద్యార్థులు హర్షవ్యక్తం చేస్తున్నారు... ఈ సమస్య స్పందించి బస్సు రూట్లో వేసినందుకు మున్సిపల్ చైర్పర్సన్కి ,కౌన్సిలర్కి, డిపో మేనేజర్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాడ్గులలో ఘనంగా వాజ్ పాయి శత జయంతి కార్యక్రమం



మాడ్గుల,మేజర్ న్యూస్ ( డిసెంబర్ 25): మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్ పాయి 100వ జయంతి కార్యక్రమాన్ని బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్ రెడ్డి, బిజెపి మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆధునిక భారత నిర్మాణంలో వాజ్ పాయి సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రఘుపతి గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డమోని జంగయ్య యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల జంగయ్య యాదవ్ , ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు, మండల సీనియర్ నాయకులు మహాదేవ శర్మ , గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నాయకులు అటల్ బిహారి వాజ్పేయి...



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 25)ః మాజీ భారతదేశ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి దేశానికి ఎన్నో సేవలు చేసి ప్రజల మనిషి అనిపించుకున్నారని చిలుకూరి బాలాజీ అన్నారు. గురువారం స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయ్ జయంతి సందర్భంగా మణికొండ మున్సిపల్లోని మున్సిపల్ అధ్యక్షులు సి. బీరప్ప ఆద్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా కార్యవర్గ సభ్యులు టి. అంజన్కుమార్ విచ్చేసి వాజ్పేయి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచి ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. రాఘవరెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్స్వామి, నాయకులు బి. శివ, కె.నరసయ్యచారి, కె. శ్రీనివాస్రెడ్డి, బి. రవికాంత్రెడ్డి, హంసరాజు, సుధాకర్రెడ్డి, గణేష్, మధు, కె.సురేందర్రెడ్డి, ఆనంద్రావు, శివరాంరెడ్డి, మనోజ్, బాలకృష్ణ, హనుమంతు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ చొరవ

– ముదిరాజ్ల ఆత్మీయ సమ్మేళన పరిచయ వేదికలో ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్న్యూస్ (డిసెంబర్ 25) : ముదిరాజ్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చౌడమ్మ దేవాలయంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన పరిచయ వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్లు ఆర్థికంగా, రాజకీయంగా, సమాజికంగా వెనుకబడి ఉన్నారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. అందుకే ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీంతో ముదిరాజ్ల సంక్షేమం కోసం పని చేసేందుకు చక్కటి అవకాశం దొరికిందని వివరించారు. ఈ మేరకు ముదిరాజ్ సోదరులు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. తన వంతుగా కార్పోరేషన్ తరపున అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా మీడియా కన్వినర్గా

# బాణావత్ నిరంజన్ నాయక్







రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస (డిసెంబర్ 25) : రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా మీడియా కన్వినర్గా బాణావత్ నిరంజన్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధిగా జాతావత్ కుమార్ నాయక్ లు నియమితులయ్యారు. వీరిద్దరికీ రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు బాణావత్ సాయిలాల్ నాయక్, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఆద్వర్యంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సంధ్బంగా నేతలు మాట్లాడుతూ... మాపై నమ్మకంతో జిల్లా స్థాయిలో పార్టీ పదవులు అప్పగించినందుకు ప్రత్యేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తమకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు.

## షాబాద్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





షాబాద్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 25 ) :క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని షాబాద్ బెరక ఎంబి చర్చిలో ప్రత్యక ప్రార్థనలు నిర్వహించారు పాస్టర్ సన్నికాంత్ సంగసభ్యలు పాల్గొన్నారు , ప్రార్ధనా మందిరాల్లో ఏసుప్రభువు పుట్టిన రోజును క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు%ౌ% చర్చిల్లో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేసి కేకు కట్ చేసి ఒకరికి ఒకరూ శుభాకా ంక్షలు తెలుపుకున్నారు. అనంతరం. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్' నాయకుడు దేశమోళ్ల ఆంజనేయులు పొల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు నగరం రాములు, తొంట వెంకటేష్,తలారి అనంద్,చిల్కమర్రి ప్రవీణ్,తొంట శ్రీను, ఎర్రోళ్ల శ్రీకాంత్,చిలకమర్రి బాలయ్య, మహేందర్, సుకుమార్, బాస్కర్, దినకర్, తదితరులు పాల్గొన్నారు.

## యువన్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ స్కూల్ లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు క్రిస్మస్ వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ తాటి మహేష్, డైరెక్టర్ కం ప్రిన్సిపల్ తాటి సుజాత, కో డైరెక్టర్ సుమా పర్యవేక్షణలో స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేంద్ర రెడ్డి

తాండూరులో బిజీబిజీగా గడిపిన పట్నం



అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న పట్నం



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి బుధవారం నాడు తాండూరు పట్టణంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని బిజీబిజీగా గడిపారు. క్రిస్మస్ పండగ సందర్భంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. తాండూరు లోని పాత తాండూరులో గలా శ్రీవెంకటేశ్వర రామలింగేశ్వర దేవాలయంలో మణికంఠ ఆశ్రమం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మహాపడి పూజలో పాల్గొన్నారు. అంతకు ముందు తాండూరు పట్టణ సమీపంలోని రాజీవ్ కాలనీలో జరిగిన చర్చ్‌లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సీఎం సహాయ నిధి కింద విడుదలైన చెక్కులను పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో క్రిస్మస్ వేడుకలను అతి వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. అన్ని మతాల ఆదరణ ప్రపంచ శాంతికి ఎంతో అవసరమని,క్రీస్తు దయ,ప్రేమతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. పట్నం మహేందర్ రెడ్డి ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని బిజీబిజీగా గడిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:డాక్టర్ సంపత్ కుమార్, రఘు తోపాటు క్రైస్తవ సోదరులు,తదితరులు ఉన్నారు.

# మంచి రాజనీతి తత్పరుడు అటల్ బిహారీ వాజపేయి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు
- కుల్కచర్లలో ఘనంగా అటల్ బిహారీ వాజపేయి జయంతి


వాజపేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): దేశంలోనే మంచి రాజనీతి తత్పరుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. బుధవారం కుంకచర్ల మండలం కేంద్రం లోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో వాజపేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఇవాళ అర్పించి దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం, సురేందర్ గౌడ్, బోయిని భీమయ్య, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, ఓబిసి మోర్చ అధ్యక్షులు చలివేంద్రం మహేష్, గిరిజన ముర్చా అధ్యక్షులు మహేష్ నాయక్, మండల కార్యదర్శిలు కొండ ఆంజనేయులు, శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్, బిజ్జారం రామచంద్రయ్య, కాటన్ పల్లి మహిపాల్, రామకృష్ణ,రాజేందర్ నాయక్, పొలిముని నరేష్, పర్వతపురం కృష్ణయ్య, అంజిలయ్య, ప్రభాకర్, కంపిల్ల శ్రీనివాస్, పోలేముని ఆంజనేయులు, కంపిల్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు అధిక ప్రధాన్యతను ఇస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి





దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): దోమ మండలపరిధిలో ని ఐనాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన జె.లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడోత్సవాలకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జె.లక్ష్మారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యం, ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడతాయన్నారు. క్రీడాకారులకు అన్నదానం ఏర్పాటుచేసి క్రీడాకారులను ప్రోత్సహించిన పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్‌కి అభినందనలు తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాలీబాల్ ఆడుతూ క్రీడకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రణాళిక ప్రకారం ఐనాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, అయినా పూర్ మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్ ,దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్,సీనియర్ నాయకులు జాఫర్, రాఘవేందర్, మొగులయ్య, రవికుమార్ గౌడ్,ఎర్ర రాములు, నల్ల రాజు,ఆనందం, బోయిని రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియకు ఆర్థిక సాయం : టీఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు ఆర్‌సిగౌడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గిరిజాపురం అంజిలప్ప కూతురు గిరిజాపురం శిరీష అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలుసుకున్న తాండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ సి గౌడ్ తన వంతు సహాయంగా అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు వారి తరఫున ఆర్ సి గౌడ్ యువసేన సభ్యులు వారి కుటుంబానికి అందించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక రక్షకుడు ఏసు క్రీస్తు ప్రభువు వల్లే ప్రతి ఒక్కరూ శాంతి సహనంతో ప్రపంచ శాంతికి బాటలు వెయ్యాలని అన్నారు. బుధవారం తాండూర్ మండలం అంతారం గ్రామంలో వెలిసిన క్రీస్తు ప్రార్థన మందిరంలో అంగరంగ వైభవంగా క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు భారీ కేక్ కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్రీస్తు సంఘం సువార్తకులు ప్రేమ, కరుణ, దయ సందేశాలతో ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి కొత్త మార్గాన్ని చూపారని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కిస్మస్ వేడుకలను వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రె శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, కంద నెల్లి కిరణ్, మొగులప్ప, క్రిస్టియన్ మత పెద్దలు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలంపల్లిలో ఎంఎన్ఆర్ సెలూన్ షాప్‌ను ప్రారంభించిన శుభప్రద్ పటేల్


సెలూన్‌ను ప్రారంభిస్తున్న శుభప్రద్‌పటేల్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25): వికారాబాద్ ఆలంపల్లి ఎంఐజి ఫేస్-2లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎన్ఆర్ సెలూన్ షాప్ ను రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. కుల వృత్తులతో ఉపాధి పొందడం సంతోషం అన్నారు. యువత కులవృత్తి పై దృష్టి పెట్టాలని సూచించారు. గత కేసీఆర్ పాలనలో కటింగ్ షాపులకు 250 యూనిట్లు ఫ్రీ కరెంట్ ఇచ్చి ఆదుకున్నట్లు శుభప్రద్ పటేల్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, రాజు,నర్సింహా, సంతోష్, కేదర్ పాల్గొన్నారు.

# శుభకార్యాలకు హాజరైన మాజీ జెడ్పిటిసి ప్రమోదినీ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తాండూరు మండల పరిధిలోని సిరిగిరి పెట్ గ్రామంలో నూతనంగా నవగ్రహాలను ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృమూర్తి మాజీ జెడ్పిటిసి ప్రమోదిని పాల్గొన్నారు. అనంతరం నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా చేగోల్ గ్రామాలకు చెందిన పెళ్లి శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ శకుంతలా, నాయకులు శేఖర్, పాండురంగ రెడ్డి, అనంతయ్య గౌడ్, రాకేష్ గౌడ్, ఇంతియాజ్, నరసింహ, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా అధికారులకు సహకరిస్తూ... కబ్జా అక్రమాలను తొలగించాలి

▶▶ బడంగ్పేట్ మున్సిపల్ లో ఆక్రమించిన వారందరూ బడా బాబులే.. ▶▶ 150 అడుగులు చేసిన రేడియల్ రోడ్డు ను వంద అడుగులకు తీర్మానం చేసింది ఎవరు ▶▶ ఎస్ ఎన్ డి పి నాలా పరిష్కారం చేసే ఉద్దేశం ఎమ్మెల్యే కి లేదా...? ▶▶ కార్పొరేషన్లో పార్కులు స్థలాలు కబ్జా జరుగుతుంటే ఏం చేస్తున్నారు ▶▶ మేయర్, కమిషనర్ స్పందించకపోవడం వల్ల హైడ్రా అధికారులు స్పందించారు ▶▶ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి హయంలోని కబ్జాలు జరిగాయి ▶▶ బడంగ్పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 25): రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హైడ్రాకు అడ్డుపడకుండా సహకరించాలని, బడంగ్పేట్లో ఉన్న బడా బాబులే అని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్ బిజెపి పార్టీ కార్యాలయంలో కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పార్క్,ఓపెన్ స్థలాలను బడా బాబులు కబ్జా చేశారని వారి పట్ల మున్సిపల్ మేయర్ కమిషనర్ టీ పి ఓ ఎవరు పట్టించుకోవడంలేదని దీంతో హైడ్రా జోక్యం చేసుకొని న్యాయం చేయడానికి ముందుకు వచ్చిందని, హైడ్రా విషయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జోక్యం చేసుకోవద్దని అన్నారు. సామాన్య అమాయక ప్రజలు ఉంటే మినహాయింపు ఇద్దామని ఆయన అన్నారు. కానీ ఇక్కడ బడా బాబులే తప్ప అమాయక ప్రజలు ఎవరూ లేరని పేర్కొన్నారు. 2012లో ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ కాలనీలో జనాభా పెరుగుతుందని దృష్టిలో ఉంచుకొని రేడియల్ రోడ్డు ప్రతిపాదన చేశారు. మందమల్లమ్మ చౌరస్తా నుండి బడంగ్పేట్ నాదర్గుల్ ఆదిపట్ల మీదుగా ఔటర్ రింగ్ రోడ్ వరకు రేడియల్ రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించారు. 150 అడుగుల రోడ్డు వెడల్పుతో చేయాలని ఆలోచనతో రోడ్డు ప్రతిపాదించారు. కానీ ఇక్కడ అప్పటి ఎమ్మెల్యే ప్రతిపాదించిన రోడ్డులో ప్రైవేట్ వ్యాపారస్తులకు భారీగా నష్టపోతారని,100 ఫీట్లకే బడంగ్పేట్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. కానీ ఇప్పుడు అనుమతులకు పోతే 150 ఫీట్లకు తగ్గించి అనుమతులు ఇవ్వడం లేదని తెలిసిందన్నారు. మరి అలాంటప్పుడు 2,3సం..రాల క్రితం తీర్మానం చేసి ఏం ప్రయోజనం ఎవరి కోసం తీర్మానం చేశారు. రోడ్డుకు ఇరువైపులా భారీ అక్రమ నిర్మాణాలు ఎలా వచ్చాయని ఇవన్నీ అప్పటి మంత్రి ఇప్పటి ఎమ్మెల్యేకు తెలియదా అని వెంకటారెడ్డి ప్రశ్నించారు...? ఎస్ఎన్డిపి నాలా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఎస్ఎన్డిపీ నాలా పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉందన్నారు. నాలా నుండి నీరు పోకుండా పైన వారు కిందివారు నాలాను మట్టి పోసి పూడిచి వేశారు. ఇదంతా జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యేగాని రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు కలిసి నాల పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలో మారుతి నగర్, గాయత్రి హిల్ లో పార్క్ లు ప్రభుత్వ స్థలాలు ఓపెన్ స్థలాలు పూర్తిగా కబ్జాకు గురవుతున్న ఎవరు పట్టించుకున్న నాథుడే కరవయ్యారు. కార్పొరేషన్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన తమకు పట్టనట్టుగానే ఉంటున్నారు. ఎవరూ స్పందించడం లేదని హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి హైడ్రా అధికారులు కబ్జా జరిగిన పార్కులు స్థలాలను పరిశీలించారు. వాటిని త్వరలో వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా చేస్తామని చెప్పారని చెరుకుపల్లి వెంకటారెడ్డి తెలిపారు. స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అమాయకులు ఉన్నారంటూ హైడ్రాకు అడ్డు పడకూడదని విజ్ఞప్తి చేస్తూ హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఇందులో ఎవరు జోక్యం చేసుకోకపోవడం మంచిదని ఆయన తెలిపారు. హెచ్ఎండిఏ నాలా పూర్తి కాకపోవడం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నాలా శాశ్వత పరిష్కారం పనులు చేయాలని భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి కోరారు.

# సుపరిపాలనను పరిచయం చేసిన గొప్ప దార్శనికుడు వాజ్ పాయ్

★రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్





కందుకూరు,మేజర్న్యూస్( డిసెంబర్ 25): దేశంలో సుపరిపాలనను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ,నవశకానికి స్ఫూర్తి నిచ్చిన జనహృదయనేత ,నిరాడంబరత గల అధినేత నవీనభారత నిర్మాత,భారతరత్న , అజాతశత్రువు అటల్ బిహారి వాజ్పాయ్ అని రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్జీ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమేందర్రెడ్డిలు కొనియాడారు. అటల్జీ శత జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని మండల పార్టీ ప్రధానకార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో వాజ్పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రక్తదానం శిభిరంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చంద్రశేఖర్జీ, ప్రేమేందర్రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్రెడ్డిలు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అటల్జీ విద్యావేత్త బహుభాషా కోవిదుడు. దేశానికి దిశానిర్దేశంకోసం పాత్రికేయ జీవితాన్ని ప్రారంభించార న్నారు.తన పదునైనా భావజాలంతో పాంచజాన్యాన్ని పూరించి తన కలంనుండి జాలువారిన సంపాదకీయాలు ధర్మాన్ని నిర్వర్తించేటట్లు చేశాయని అన్నారు.దేశంలో వివిధ రాజకీయ పక్షాలు దేశాన్ని పాలించాయనీ, దేశానికి పట్టిన దుర్మలాన్ని వదిలింలించడానికి క్రియాశీల రాజకీయాన్ని ప్రారంభించారన్నారు.దేశంలో కేవలం రెండు సీట్లతో ప్రారంభించి దేశానికి ప్రాతినిధ్యం వహించే విధంగా భారతీయ జనతా పార్టీని నిలబెట్టారన్నారు. తన రాజకీయా జీవితంలో కాశ్మీరం నుండి కన్యాకుమారి వరకు ఉన్న జాతీయ రహదారులను అభివృద్ధి చేసిన ఘనత వాజ్పేయికి దక్కుతుందని అన్నారు.ఆయన మానస పుత్రిక సర్వశిక్షఅభియాన్ అక్షరాస్యత సాధించాలనీ గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక ,మాధ్యమిక విద్యను అందరికీ అందించాలనే దృఢ సంకల్పంతో సర్వశిక్ష అభియాన్ ప్రారంభించారని పేర్కొన్నారు. దేశానికి దశదిశ చూపించిన ప్రజ్ఞాశాలి,సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి కనుకనే ఆయన జన్మదినోత్సవాన్ని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించిందని వారు ఈసందర్భంగా సూచించారు.కార్యక్రమంలో లైన్స్క్లబ్ జిల్లా మొదటి వైస్ గవర్నర్ డాక్టర్. మహేంద్ర కుమార్రెడ్డి, మాజీ సర్పంచ్లు పున్న భిక్షపతి, గౌర ప్రభాకర్, మండల ప్రధానకార్యదర్శి ఊటు మహేందర్, అమరేందర్రెడ్డి, కొంతం జంగారెడ్డి, నల్లబోలు నర్సింహరెడ్డి, బక్క మల్లేష్,సురసాని భూమిరెడ్డి,, సోమరాజు వెంకటేష్, కళ్లెం చెన్నారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు తాళ్ల అంజయ్య, వెంకటేశ్వర్లు గుప్త , బీజేపీ, బీజేవైయం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నాయకులు మహేష్ పుట్టినరోజు..



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 25): మణికొండ మున్సిపల్లోని బిఆర్ఎస్ సినియర్ నాయకులు మహేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారం దూళిపాళ ఆద్వర్యంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి తన పైన ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది రాఘవేందర్, కుంబగళ్ల ధనరాజ్, రూపారెడ్డి, యాదయ్య, గుట్టమీది నరేందర్, మల్యాద్రినాయుడు, ఉపేందర్నాథ్రెడ్డి, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిప్, బోడ్డు శ్రీధర్, ఆరిఫ్ మహమ్మద్, టైగర్ రేఖ, రమణరెడ్డి, సుమ, అనుశా, బిందూ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



యాచారం, మేజర్ న్యూస్( డిసెంబర్ 25 ): క్రైస్తవుల అతి పెద్ద పండుగ అయిన క్రిస్మస్ మండల కేంద్రంలో, పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చర్చ్ లన్ని ఏసుక్రీస్తు పాటలతో మారు మ్రోగాయి. బుధవారం నంది వనపర్తి ఎం బి బెతెల్ చర్చిలో ప్రత్యేకమైన అలంకరణతో, చిన్నారులతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మధుపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రేమ, క్షమాగుణం, కరుణ, ఏసు బోధనలు వింటూ పండుగ జరుపుకుంటామని, క్రిస్మస్ ఎంతో ప్రాధాన్యమైన పండుగ అని, జనులందరి సుఖం కోరే ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటామని, క్రీస్తు పాటలతో మైమర్చిపోతామని తెలిపారు. అనంతరం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ కొంగరి జాన్, పంది జయరాజ్, కొంగరి యాదయ్య, మూలి ఎలీషా, యంజాల భరత్, అరుణ్, సూర్య, సన్నీ, భూపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం



యాచారం ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డా? బి. ఆర్ అంబేద్కర్ ను కించపరచే విధంగా వ్యంగ్య వాఖ్యలు చేసినందుకు నిరసనగా అమిత్ షా దిష్టి బొమ్మని బుధవారం మాల మహానాడు ఆద్వర్యం లో యాచారం మండల కేంద్రం లో దగ్ధం చేశారు. మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో మాలమహానాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాని పూల మాల వేసి, జై భీమ్ నినాదాలు చేస్తూ రహదారిపై కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేశారు. అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవి నుంచి తొలిగి పోవాలని నాయకులు డిమాండ్ చేశారు. మనువాద జాడ్యపు ఆలోచనల తో దేశ రాజకీయాల్లో నాయకులు ఉండటం, ఉన్నత అధికారుల్లో ఉండటం దేశ ప్రజలకు పెను ప్రమాదమని అన్నారు. బహుజన ప్రజలు విద్య నేర్చుకోవడం, రాజ్యాంగాన్ని చదవడం అలవాటు చేసుకోవాలని , మనువాద ఆలోచనకు చమర గీతం పాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా? చిక్కుడు గుండాలు, మాలల ఐక్య వేదిక కన్వీనర్ లకుమాళ్ల మారయ్య, నాయకులు గాలెంక రాములు , ఈగల రాములు, హనుమండ్ల కృష్ణ, మండల కమిటీ నూతన అధ్యక్షులు మండలి గోపాల్, కార్యదర్శి కృష్ణ, మక్కపల్లి స్వరూప , భూపతి సువర్ణ, మద్దెల శశికళ, నాగటి లక్ష్మణ్, నందివనపర్తి జై భీం యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్ పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహం

-ఎమ్మెల్యే కాలె యాదయ్య – సెకండ్ మినీ జూనియర్ రోల్ బాల్ స్కేటింగ్ ఎంపికైన విద్యార్థి



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 25) : క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.శంషాబాద్లో జరిగిన సెకండ్ మినీ జూనియర్ రోల్ బాల్ స్కేటింగ్లో చేవెళ్ల వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి హుదా ఫాతిమా ఎంపికైంది. జనవరిలో అస్సాంలో జరగనున్న మినీ రోల్ బాల్ స్కేటింగ్లో విద్యార్థి ప్రాతినిథ్యం వహిస్తుంది. బుధవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య విద్యార్థిని సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. దేశ ప్రతీకను ఉన్నతమైన స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం క్రీడాకారులను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఊరెళ్ల మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్, వివేకానంద స్కూల్ చైర్మెన్ నరేష్ తదితరులు ఉన్నారు.

# తూంకుంటలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు

## హైమారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



షామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): మేడ్చల్ రూరల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ హకింపేట్-సింగాయపల్లి గ్రామంలో మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శి మరియు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యురాలు ఎన్.హైమారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.హైమారెడ్డి మాట్లాడుతూ, వాజ్‌పేయి గారి ఆశయాలు, ఆయన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తాయి. ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దిశలో ఆయన కృషి అనన్యసామాన్యమైనది. స్వావలంబన, శ్రేయస్కరమైన భారత నిర్మాణానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం భారతదేశం శాశ్వతంగా గుర్తుంచు కుంటుంది అని అన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రారంభించి, గ్రామాల్లో స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం నరసింహా రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం వాజ్‌పేయి గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైంది. హైమారెడ్డి తన నాయకత్వంలో మున్సిపల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

# మున్నూర్‌కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక




కొడంగల్, డిసెంబరు 25 (మేజర్ న్యూస్): మున్నూర్ కాపు సంఘం కొడంగల్ నియోజకవర్గ నూతన కమిటీని బుధవారం కొడంగల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాకారం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బాకారం మల్లయ్య, కోషాధికారిగా కానుకుర్తి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కానుకుర్తి రమేశ్, అరిగే ఓం ప్రకాశ్, గంగపోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా కె.శ్రీనివాస్‌రెడ్డి, తూము వెంకటయ్య, బొంకూర్ క్రిష్ణ, గందె వీరేశం, మీడియా ఇంచార్జ్‌లుగా అరిగే అనంత ప్రసాద్, బొంకూర్ నరేశ్, మాసుల శశివర్ధన్, ప్రచార కార్యదర్శులుగా మున్నూర్ బిచ్చప్ప, సిరుసని శ్యామ్‌సుందర్, ముఖ్య సలహాదారులుగా బొంకూర్ శంకరప్ప, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులుగా మర్పల్లి రవీందర్, బాకారం మొగులప్ప, రెడ్డిపల్లి నర్సిములు, సిరుసని మోహన్, కానుకుర్తి హనుమంతు, బాకారం నర్సిములు, కొల్లూర్ బాలయ్య, కానుకుర్తి పెద్ద రాములు, తూమ్ వెంకట్రాములు, బొంకూరు కిష్టప్ప, కానుకుర్తి నర్సిములు, కొల్లూర్ నారాయణ, కోనంగి శంకరయ్య, బాకారం లక్ష్మీనారాయణ, సిరుసని రమేశ్, మల్లెపల్లి రాములును ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్నూర్ కాపు సోదరులు ఐక్యమత్యంగా ఉంటూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# తాండూరులో జరిగిన వివిధ శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే




తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల బుధవారం నాడు జరిగిన వివిధ శుభకార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీకి చెందిన నేతలతో కలిసి ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాత తాండూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్నారు. వివిధ చోట్ల జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కూడాపాల్గొన్నారు. తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ చర్చ్‌లో పాల్గొని క్రైస్తవ సోదరి సోదరిమనులకు క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో క్రిస్టమస్ వేడుకలను వైభవంగా జరుపుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాలలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు:ధారసింగ్, డాక్టర్ సంపత్ కుమార్,ప్రభాకర్ గౌడ్,బంటు వేణుగోపాల్ తోపాటు క్రైస్తవ సోదదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ధర్నబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆవాల కార్తీక్, చెంచల వెంకటేష్, కోశాధికారి జవాజీ అశోక్, సహాయ కార్యదర్శులు నల్లవెల్లి ఆనంద్, ధర్నబోయిన ఆనంద్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం అభ్యునతితో పాటు సమాజ శ్రేయస్సుల తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు జవాజీ భిక్షపతి, నల్లవెల్లి గణపతి, నల్లవెల్లి శేఖర్, పసులాది కుమార్, కార్యవర్గం సభ్యులు ధర్నబోయిన రాజశేఖర్, కీర్తి రమేష్, డి.మహాలింగం, పసులాది మల్లేష్, ధర్నబోయిన చిరంజీవి, గుమ్మడి వినోద్, గువ్వ రాజు, ఉడుత సుధాకర్, నక్కలగంటి వెంకటేష్, నల్లవెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# దుద్యాల మండలంలో నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బొంరాస్‌పేట్, డిసెంబరు 25 (మేజర్‌న్యూస్): దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హకీంపేట్‌లో రూ.64లక్షలతో పాఠశాల ప్రహరీ, కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంతో పాటు దుద్యాలలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన, పల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభోత్సవం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి



బొంరాస్‌పేట్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 25 (మేజర్ న్యూస్): భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని బుధవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బాబయ్యనాయుడు, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు నాగురావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనలో పోలీస్‌స్టేషన్‌లో హాజరైన మాజీ ఎమ్మెల్యే




బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్, డిసెంబరు 25 (మేజర్ న్యూస్): లగచర్ల ఘటనలో అరెస్టయి బెయిల్‌పై విడుదలైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నాంపల్లి కోర్టు ఆదేశాల మేరకు బుధవారం బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో హాజరయ్యారు. అంతకు ముందు బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట చెక్‌పోస్టు దగ్గర నరేందర్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గిరిజన మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శేరి నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదగిరి, దేశ్యానాయక్, మల్లేశ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పట్నం నరేందర్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

# వాజ్‌పేయి సేవలు మరువలేనివి

- బీజేపీ నాయకులు అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి
- రక్తదాన శిబిరంలో పాల్గొన్న చేవెళ్ల బీజేపీ నాయకులు



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) ః భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేపీ యువనాయకులు డాక్టర్. మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణంలో బుధవారం ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశానికి సుస్థిర పాలన అందించిన ఘనత వాజ్‌పేయిగారికే దక్కుతుందన్నారు. బీజేపీ దేశంలోనే ఉన్నత స్థాయికి



ఎదగడానికి ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శర్వలింగం, శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అభిలాష్, త్రినేత్ర, భార్గవ్, జయసింహారెడ్డి, దామోదర్, శ్రీథమ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న చేవెళ్ల బీజేపీ నాయకులు భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో చేవెళ్ల బీజేపీ నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన నాయకులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్లా మహేందర్ అభినందించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాడానికి ఎంతో కృషి చేశారని, అలాంటి దేశభక్తుడు మనదేశంలో పుట్టడం ఈ దేశ ప్రజల ఆదృష్టమని తెలిపారు.

## వచ్చిరాని వైద్యంతో పిల్లల ప్రాణాలతో చలగాటమాడుతున్న వైద్యులు

- డాక్టర్ నిర్లక్ష్యంతో పాప ఆరోగ్యం విషమం
- కానరాని జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25)ః

వచ్చిరాని వైద్యంతో డాక్టర్లు పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామానికి చెందిన చాకలి మహేశ్వరి యాదగిరి కూతురు సహస్ర బాలాజీ హాస్పిటల్ డాక్టర్ నిర్లక్ష్యానికి ఐదు సంవత్సరాల పాప జీవితం బలైందని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. గత సంవత్సరం 8 నెలల నుండి తరచుగా పాప ఆరోగ్యం బాగోలేదని పరిగి పట్టణంలోని శ్రీ బాలాజీ హాస్పిటల్ కి వెళ్ళగా డాక్టర్ ఫీవర్ మాత్రమే ఉందిఈ కాలంలో తరచుగా సీజనల్ వ్యాధులు వస్తుంటాయని భయపడనవసరం లేదని పాప తల్లిదండ్రులకు చెప్పుకొచ్చారు. అనంతరం ఏడో నెలల తర్వాత పాప శరీర భాగంలో మార్పులు రావడంతో తల్లిదండ్రులు హాస్పిటల్ డాక్టర్ని టెస్టులు చేయమని నిలదీశారు. దీంతో డాక్టర్ టెస్టులకు రాయగా పక్కనే ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్‌లో టెస్టులు చేయించారు. దీంతో పాపకి హార్ట్ లో ఓల్స్ పడ్డాయని రిపోర్టులో రావడంతో వెంబడే హైదరాబాదులోని రెయిన్బో హాస్పిటల్ కి తీసుకెళ్లారు.

అక్కడ డాక్టర్లు పాపకి పరీక్షలు నిర్వహించగా గత మూడు నెలల కిందట వస్తే పాపకు ప్రమాదం తప్పేదేమోనని ఇప్పుడు పాప పరిస్థితి విషమంగా ఉందని ఏమి చెప్పలేమని తెలిపారు. దీంతో పాప తల్లిదండ్రులు వైద్య పరీక్షల అనంతరం బాలాజీ ఆస్పత్రి డాక్టర్‌ను ఇన్ని రోజుల నుంచి టెస్టులు నిర్వహించండి అని ఎన్నిసార్లు చెప్పినా పాపకు ఎలాంటి ప్రమాదం లేదని నార్మల్ జ్వరం ఉందని చెప్పారు మీ కారణంగానే పాప పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ పై బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ జనగాం వెంకట్ రెడ్డి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ జనగాం వెంకట్ రెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు జిల్లా వైద్య అధికారుల వరకు విషయం తీసుకెళ్తామని తెలిపారు.

## ధర్మ పరిరక్షణనే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం

- బజరంగ్ దళ్ చేస్తున్న కృషి అద్వితీయం
- బజరంగ్ దళ్ త్రిశూల్ దీక్షలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



త్రిశూల్ దీక్షలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 25): విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా ఆధ్వర్యంలో బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహించినటువంటి త్రిశూల్ దీక్షలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి నూతనంగా బజరంగ్ దళ్ చేరి త్రిశూల్ దీక్ష తీసుకున్న యువకులకు



బజరంగ్ దళ్ నాయకులతో అందెల

అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ గత 60 సంవత్సరాలుగా హిందూ సమాజాన్ని ఏకీకృతం చేస్తూ, లోక కళ్యాణం కోసం, సమాజ సేవ చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. విశ్వహిందూ పరిషత్ అయోధ్య రామ మందిరం కొరకు చేసిన పోరాటాలు మరువలేనివని గుర్తు చేశారు. అలాగే బజరంగ్ దళ్ చేపట్టిన త్రిశూల్ దీక్షతో యువతలో చైతన్యం వస్తుందని అన్నారు. గోహత్యలు, దేవాలయ విధ్వంసం, హిందూ మహిళలపైలవ్ జిహాద్ లను అరికట్టేందుకు బజరంగ్ దళ్ చేస్తున్న కృషి అద్వితీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ పెద్దలు, వివిధ క్షేత్రాల నాయకులు వెంకన్న, నరేందర్, పోతర్ల సుదర్శన్ యాదవ్, టి యాధిష్, యాదగిరిరెడ్డి, శ్రావణ్, నర్సింహ్మ ,శ్రీనివాస్,రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 25)ః

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లోని కాంగ్రెస్ సినియర్ నాయకులు కుంబగళ్ల రవికాంత్ ఆద్వర్యంలో ఘనంగా కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డ, జైపాల్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, నిరుడు దయానద్, నిరుడు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

### "సమైక్య సమాజానికి కృషి" – ఎమ్మెల్యే మల్లారెడ్డి
### "సేవల ద్వారా ప్రజల అభివృద్ధి" – కౌకుట్ల చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో పాస్టర్ దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, దమ్మాయిగూడ ఛైర్‌పర్సన్ ప్రణీత లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, "క్రిస్మస్ సందేశం సమైక్యతకు దోహదం చేస్తుంది. అన్ని వర్గాల ప్రజల మధ్య సామరస్యాన్ని పెంపొందించడం సమాజ అభివృద్ధికి కీలకం" అని పిలుపునిచ్చారు. కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం. ఈ క్రిస్మస్ వేడుకలు మానవతా భావనను బలపరచడంతో పాటు, అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, బీజేపీ యువ నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి, నాగారం–దమ్మాయిగూడ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 12వ డివిజన్‌లో 10 లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం మరియు 18 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రణీత, వైస్ ఛైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, 12వ డివిజన్ కౌన్సిలర్ పండాల అనురాధ యాదగిరి గౌడ్,కౌన్సిలర్ గోగుల సరిత, మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామ రావు, మహిళా అధ్యక్షురాలు శోభా రాణి, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 28 లక్షల నిధులతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మెరుగైన వసతులు అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ఈ ప్రాజెక్టులు దమ్మాయిగూడ ప్రజల అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధి పథకాల అమలులో సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామన్నారు.



# సేంద్రియ వ్యవసాయంతోనే.. ఆరోగ్య తెలంగాణ సాధ్యం

- ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి
- పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మేడ్చల్ జిల్లా రైతు బృందం





ఘట్కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25): మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల రైతు బృందం పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం సందర్శించింది. సేంద్రియ వ్యవసాయమే ఆరోగ్య తెలంగాణ సాధించడానికి మార్గమని ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆయన రైతులతో మాట్లాడుతూ, సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటలను ప్రజలు ఆహారంగా తీసుకోవాలని, రసాయన ఎరువుల వాడకం వల్ల ప్రజలు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించాలనే సంకల్పంతో పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి దంపతులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి పౌరుడు, ముఖ్యంగా రైతులు పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించాలని ఆయన సూచించారు. ఈ క్షేత్రం స్ఫూర్తిదాయకమైన వ్యవసాయ పద్ధతులకు మార్గదర్శకమని అన్నారు. మేడ్చల్ రైతు సమన్వయ సహకార సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ, పిట్టల ఆర్గానిక్ ఫామ్ పాత పద్ధతులను ఆధునిక సాంకేతికతతో అనుసరించడం ద్వారా తక్కువ భూమిలో ఎక్కువ పంటల ఉత్పత్తిని సాధించడం అభినందనీయమని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ మరియు ఉద్యమకారులు పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి దంపతులు భవిష్యత్తు తరాలకు ఆర్గానిక్ వ్యవసాయాన్ని పరిచయం చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నారు. వారి కృషి రాష్ట్రంలోని రైతులకు ఆదర్శమని, ప్రతి రైతు ఈ క్షేత్రాన్ని సందర్శించి సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతు బృందం పిలుపునిచ్చింది. ఈ సందర్శనలో పాల్గొన్న రైతులు పిట్టల ఆర్గానిక్ క్షేత్రాన్ని పరిశీలించి, రైతు పిట్టల శ్రీశైలంను అభినందించారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్టు సేవలు



ఘట్ కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 25):

ఆపదలో ఉన్న పేద వారిని ఆదుకునేందుకు నిరంతర సహకారం అందిస్తున్న సన్ రైజ్ ఛారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహ్మారావు, ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ లు కొనియాడారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ లోని కమ్యూనిటీ హాలులో సీనియర్ హోమియో కన్సల్టెంట్ డాక్టర్ మాణిక్ ప్రభు సహకారంతో సన్ రైజ్ ఛారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో బుధవారం ఉచిత మేగా హోమియో వైద్య శిబిరం జరిగింది. పేద ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు గాను ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలు గర్వనీయమన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించటంతో పాటు ప్రభుత్వ పాఠశాలల లోని విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, షుస్ లను పంపిణీ చేయటం అభినందించదగిన విషయమన్నారు. దాతలు ముందుకు వచ్చి ట్రస్టుకు ఆర్థిక సహాయాన్ని అందించి పేదలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ తన వంతు ఆర్థిక సహాయంగా రూ.5 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు వై సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్, సభ్యులు బత్తిని సోమయ్య, వీరారెడ్డి, బంగారు బాబు, దేవానంద్, అయిలయ్య స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి ప్రజాస్వామ్యానికి నిజమైన నాయకుడు : చైర్మన్ చంద్రారెడ్డి

- వాజ్‌పేయి జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 25): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆర్‌ఎల్ నగర్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, "అటల్ బిహారీ వాజ్‌పేయి తన జీవితాన్ని బలమైన, శ్రేయస్కరమైన, స్వావలంబన కలిగిన భారత నిర్మాణానికి అంకితం చేశారు. ఆయన దూరదృష్టి, ఆశయాలు అభివృద్ధి చెందిన భారత లక్ష్య సాధనలో మార్గదర్శకంగా ఉంటాయి. వాజ్‌పేయి గారి మాటలు ప్రజలను స్ఫూర్తి పరచేవి, ఆయన కవిత్వం వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేది. ప్రపంచవ్యాప్తంగా భారత స్థానాన్ని మరింత ఉన్నతంగా నిలిపే అంశంలో ఆయన కీలకపాత్ర పోషించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలను కూడా ఆకర్షించగల గుణం ఆయనకు ఉందని, ప్రజాస్వామ్యానికి నిజమైన నాయకుడిగా నిలిచారని" కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు వేను, ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, శ్యామ్‌సుందర్, మున్సిపల్ సిబ్బంది, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వాజ్‌పేయి సేవలను స్మరించుకుంటూ స్ఫూర్తిదాయక వాతావరణంలో ముగిసింది.



# ఘట్‌కేసర్‌లో ఘనంగా వాజ్ పేయి శతజయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరై నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 25):
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపాలిటీ అధ్యక్షులు హనుమాన్ ఆధ్వర్యంలో జరిగిన భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ గర్వించదగ్గ ముద్దుబిడ్డ అటల్ జి అని, స్వచ్ఛమైన పాలన అందించిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నా మని, దేశ ప్రగతికి మూలమైన గ్రామ సడక్ యోజన మొదలుకొని స్వర్ణ చతుర్భుజి రోడ్ల వరకు టెలికాం, విద్యా, ప్రైవేటికరణ వంటి అనేక రంగాల్లో విప్లాత్మక మార్పులకు నాంది పలికిన యోధుడు ఆయన అని ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కొనసాగించి దేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగాన నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారాహి ఎయిర్ బ్యూటిషన్ అండ్ కటింగ్ షాప్ ఘనంగా ప్రారంభం

"స్థానిక అభివృద్ధికి ఆదర్శం" - మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి
"ఆధునిక సేవల ఆవశ్యకత" - కుషాయిగూడ ఏసీపీ మహేష్



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 25): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ ఎల్ నగర్‌లో వారాహి ఎయిర్ బ్యూటిషన్ అండ్ కటింగ్ షాప్ ను నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మరియు కుషాయిగూడ ఏసీపీ మహేష్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి వృత్తులు యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడానికి దోహదపడతాయి. స్థానిక ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని అందుబాటు ధరల్లో మంచి సేవలను పొందాలి" అని సూచించారు. కుషాయిగూడ ఏసీపీ మహేష్ మాట్లాడుతూ, "ఆధునిక సేవలు ప్రజల అవసరాలను తీర్చడంలో కీలకంగా ఉంటాయి. స్థానిక ప్రజలు ఈ విధమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, అన్నం రాజు సురేష్, శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

: కీసరలో ఘనంగా జన్మదిన వేడుకలు



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 25):
భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకలు బుధవారం కీసర మండల బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, "వాజ్‌పేయి చేసిన సేవలు దేశ నిర్మాణానికి చిరస్మరణీయమని, ఆయన నాయకత్వ లక్షణాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తి ప్రసాదిస్తాయని" పేర్కొన్నారు. "అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా వాజ్‌పేయి దేశాన్ని ఒకతాటిపైకి తెచ్చి ప్రపంచానికి భారత గొప్పతనాన్ని చాటిచెప్పారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ బోడ శ్రీనివాస్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ మాదిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిందం నాగేశ్, మెట్టు కృష్ణ యాదవ్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కోల బాల్ రాజు యాదవ్, మండల వైస్ ప్రెసిడెంట్ ఏలూరి సత్యనారాయణ, మండల కార్యదర్శి బర్లపాటి విజయ్, మెట్టు మహేందర్ యాదవ్, గోసుల శ్రీనివాస్, బిజెవైఎం మండల ప్రెసిడెంట్ ఉట్కూరి పవన్ గౌడ్, కీసర మండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ రెడ్డి, చీర్యాల మండల అధ్యక్షుడు కోల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల కుమార్, మాజీ బూత్ అధ్యక్షులు పొట్ట జంగయ్య, రామిడి ప్రభాకర్ రెడ్డి, కాటం మల్లేష్, పండుగ మురళి, దుర్గం వేణు, కోల శ్రీనివాస్ యాదవ్, బత్తుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, వాజ్‌పేయి ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలందరూ దేశ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

# యేసు క్రీస్తు లోక రక్షకుడు

–ప్రపంచానికి శాంతిని, ప్రేమను అందించిన దేవుడు ఏసుక్రీస్తు –క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలి – పాస్టర్(ఎవాంజీలిస్ట్) బి.అంజయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25) : యేసు క్రీస్తు లోక రక్షకుడని పాస్టర్(ఎవాంజీలిస్ట్) బి.అంజయ్య సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామంలో నూతన అపోస్తులిక సంఘం పాస్టర్ బి.అంజయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నూతన అపోస్తులిక సంఘం పాస్టర్ (ఎవాంజీలిస్టు) బి.అంజయ్య భక్తులను ఉద్దేశించి సందేశమిస్తూ.... సర్వమానవాళి ఏసు చూపిన శాంతి మార్గంలో నడవాలన్నారు. క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నత సందేశం ఇచ్చారు. సేవాగుణం ప్రతి ఒక్కరు కలిగి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచానికి శాంతిని, ప్రేమను అందించిన దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందింపజేయాలన్నారు. క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలన్నారు. త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని, ఏసు ఆశీస్సులతో అంతా సుఖశాంతులతో ఉండాలన్నారు. అంతకుముందు క్రైస్తవ భక్తులు క్రీస్తును స్తుతిస్తూ గీతాలు అలపించారు. కేక్‌కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. పశువుల పాకలో బాల ఏసు జన్మించిన వృత్తాన్ని చిన్నారులు నాటకం రూపంలో ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రీస్టులు సిమోన్, నర్సింలు, డెకన్స్ సామెల్, క్రైస్తవ సోదర, సోదరిమనులు ఉన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు – పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 25) : క్రిస్మస్ వేడుకలు అందరిలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో క్రిస్టియన్ సోదరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె వివరించారు. బుధవారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కల్వరి కృప సన్నిధిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కౌన్సిలర్ ఉషారాణి పాస్టర్ ప్రసాద్ మమతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ..యేసు క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచ శాంతి ధూత అయిన జీసస్ విశ్వమానవాళి శ్రేయస్సుకు కృషి చేశారని గుర్తు చేశారు. పాస్టర్ ప్రసాద్ మమత గత కొన్ని సంవత్సరాలుగా సమాజానికి సొంత డబ్బులతో అనేక సేవలందిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రార్థిస్తూ మంచి మంచి సలహాలు ఇస్తూ దేవుని దగ్గరగా నడిపించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ సమాజంపై వారు చూపిన ప్రేమ వెలకట్టలేనిదన్నారు. పాస్టర్ ప్రసాద్ మమత తెలిపే మాటలు జీవితంలో అందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ సంఘం వారు చేసే త్యాగాలు, సహాయం, విశ్వాసం మరువలేనిదని కౌన్సిలర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా 10శాతం డిస్కౌంట్‌ను ప్రకటించిన మధుర్ స్వీట్స్ యాజమాన్యం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమాసబ్‌ట్యాంక్‌లోని ఎన్.ఎం.డి.సి. ప్రక్కనగల ప్రముఖ మిఠాయి దుకాణం అయిన మధుర్ స్వీట్ హౌస్ ఏర్పడి సరిగ్గా 30 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో స్వీట్ హౌజ్ యాజమాన్యం ప్రత్యేకంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈనెల 31వ తేదివరకు తమ దుకాణంలోని అన్ని రకాల మిఠాయిలమీద ప్రత్యేకంగా 10 శాతం డిస్కౌంట్‌ను ఇస్తున్నట్లు , ఈ అవకాశాన్ని వినియోగదారులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం ఓ ప్రక టనలో తెలిపింది. తమ స్వీట్ హౌజ్‌లో ప్రత్యేకంగా నేయ్యితో తయారు చేసిన స్పెషల్ కలాఖన్,మోతిచూర్ లడ్డు,అజ్మీరి కలాఖన్ తదితర మిఠాయిలు అందుబాటులో ఉన్నాయని యాజమన్యంవారు తెలిపారు.


## యేసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ -శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : యేసుక్రీస్తు ఆశీస్సులు



రాష్ట్ర, నియోజకవర్గం, డివిజన్ ప్రజలపై ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకాక్షించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ సీఎస్ఐ వెస్లీ చర్చ్, పలు చర్చిలను తదితర పాస్టర్ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ . ఈ సందర్భంగా దైవజనులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్పొరేటర్ తో క్రిస్మస్ స్పెషల్ కేక్ కట్ చేయించి క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రేమతో మెలగాలని పిలుపునిచ్చారు. పండగ వేళ శేరిలింగంపల్లి డివిజన్ లో ఉన్న చర్చిలు యేసు నామస్మరణతో మార్మోగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, తదితర చర్చ్ పాస్టర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 25):మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల జి ఎం ఆర్ ఫంక్షన్ హాల్లో బీమిడి స్వప్న జంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, కొలన్ తిరుపతిరెడ్డి, పెద్దబావి మౌనిక రెడ్డి, తదితరులు పాల్గొన అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## అటల్ బిహారీ రాజనీతిజ్ఞత జాతికి ప్రగతి బాట

★భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 25):అటల్ బిహారీ రాజ కియా నీతిజ్ఞత జాతికి ప్రగతి బాట అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన ఆకాంక్షలు నెరవేర్చేందుకు మనలని మనం పునరం కితం చేసుకోవాలని అన్నారు. ఆయన అనుసరించిన సుపరిపాలన ఐక్యత ప్రగతి అనే నియమాలను ప్రతిబింబించే భారతీయతలు నిర్మించడానికి మనం కృషి చేద్దామని అన్నారు. మన దేశ సామర్థ్యం పై అటల్ బిహారి కి ఉన్న అచంచలమైన విశ్వాసం ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి పనిచేసే మనం పునరం కితం కావాలని కోరారు. అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి జరుపుకుంటున్న వేళ్ళ ఆయన ఎంతో మందికి ప్రేరణస్తూ రాజకోవిదులుగా సమున్నత స్థానంలో నిలిచారని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మండల జిల్లా గ్రామ మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్ ,మేజర్ న్యూస్ : నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఖానామెట్ వీకర్ సెక్షన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ తో కలిసి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, మహిపాల్ యాదవ్, కృష్ణ గౌడ్, గంగల గణేష్ యాదవ్, మన్నెపల్లి సాంబశివ రావు, డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, భ్రమయ్య యాదవ్, కృష్ణ నాయక్, కేశవులు, రమేష్ నాయక్, కృష్ణ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ :యాకుత్ పూర్ నియోజకవర్గ పరిధిలోని ఐఎస్ డివిజన్ లోని చింతల్ బస్తిలో లో యేసు మహిమా మందిరం చర్చిలో ఘనంగా పోస్టర్ జకారియా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.బుధవారం ఐఎస్ సదన్ డివిజన్ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా క్రిస్మస్ పర్వదినాన అత్యధిక సంఖ్యలో యేసు మహిమ మందిరానికి క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.